జూబ్లీహిల్స్‌లో పెరిగిన ఓటర్లు

3,89,122 మంది ఓటర్లతో అగ్రస్థానంలో జూబ్లీహిల్స్

20,21 తేదీల్లో ఓటరు నమోదు.. అభ్యంతరాల స్వీకరణకు స్పెషల్ డ్రైవ్..

జూబ్లీహిల్స్,జనవరి17: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు నూతన ఓటరు నమోదు.. అభ్యంతరాల స్వీకరణ చేపట్టనున్నారు. ఈ మేరకు ఈనెల 20,21 తేదీల్లో పోలింగ్ స్టేషన్‌లలో జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ క్యాంప్‌లు నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం అధికారులు ఇటీవల ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రకటించిన ముసాయిదా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,89,122 మంది ఓటర్లున్నారు. ఇందులో 2,04,037 మంది పురుషులు, 1,85,065 మంది మహిళలు, 20 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. తాజాగా చేపట్టనున్న స్పెషల్ డ్రైవ్‌తో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య మరింత పెరగనుంది.

నూతన నమోదు, అభ్యంతరాల కోసం 20,21 తేదీల్లో క్యాంప్‌లు

నూతన ఓటరు నమోదుతో పాటు తాజాగా ప్రకటించిన జాబితాలో సవరణలకు శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయనున్నారు.పోలింగ్ బూత్‌లలో ఈ రెండు రోజుల్లో జీహెచ్ ఎంసీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. నూతన ఓటరు నమోదు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఫిబ్రవరి 8 న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

జూబ్లీహిల్స్‌లో పెరిగిన ఓటర్లు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య మరింత పెరగనుంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,56,995 మంది ఓటర్లుండగా 28,270 మంది ఓటర్లు పెరగడంతో 3,85,265 మంది ఓటర్లు నమోదయ్యారు. ఇటీవల చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 2024 జనవరి వరకు 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాచేర్చడంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగింది. ఈ మేరకు హైదరాబాద్ జిల్లాలో 3,89,122 మంది ఓటర్లతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అగ్రస్థానంలో కొనసాగుతున్నది.

బిల్ కలెక్టర్లతో ఆస్తి పన్ను వసూలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్

ఆస్తిపన్ను వసూళ్లలో వేగం పెంచండి

డీసీ రవికుమార్

బండ్లగూడ, జనవరి 17: ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ బిల్ కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఆయన బిల్ కలెక్టర్లతో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతుండటంతో ఆస్తి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. ఆస్తిదారులందరూ కూడా ఆస్తి పన్నులను చెల్లించాలని కోరారు.

శాంతయుత వాతావరణం నెలకొల్పాలి

ఎర్రగడ్డ శాంతిసంఘం సిల్వర్ జూబ్లీని పురస్కరించుకొని బుధవారం ఎర్రగడ్డ శాంతి సంఘం అధ్యక్షుడు గంట మల్లేష్ ఆధ్వర్యంలో బాలానగర్ ఏసీపీ గంగారాంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 25 ఏండ్లుగా ఎర్రగడ్డ శాంతి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల గురించి ఏసీపీకి వివరించారు. అనంతరం శాలువాతో సన్మానించి ఆయనకు జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో గంట మల్లేష్, వైస్ చైర్మన్ డి.సంజీవ, ఉపాధ్యక్షుడు సి.నర్సింగ్‌రావు, ఎస్ఎన్ఎం పాషా, మహేందర్, గంట శ్రీనివాస్, అహ్మద్, బిజ్జిమోహన్, దయానంద్, వంశీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ, జనవరి 17

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మణికొండ, జనవరి 17: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ వచ్చేనెల16న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించనున్నట్లు సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అలి దేవేందర్ అన్నారు. సమ్మెను విజయవంతం చేయాలని మణికొండ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలి దేవేందర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మున్సిపాలిటీ కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, నాలుగు లేబర్ కోర్టుస్, విద్యుత్ సమరం బిల్లు 2022ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించినటువంటి గతంలో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, మణికొండ సీఐటీయూ మున్సిపాలిటీ కార్మికులు టి.చంద్రశేఖర్, విజయ్, వరలక్ష్మి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీ కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న అలి దేవేందర్ తదితరులు

రుణం ఇప్పిస్తానంటూ మోసం

బంజారాహిల్స్,జనవరి 17: పెండింగ్ క్రెడిట్ కార్డు బిల్లును చెల్లిస్తే రూ.2లక్షల రుణం ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పి డబ్బులు కాజేసిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 82లోని న్యూల్యాండ్స్ ల్యాబోరేటరీలో పనిచేస్తున్న రవి బాబుకు ఈనెల 12న పల్లె మధుకర్ రెడ్డి ఫోన్ చేసి తాను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ అని పరిచయం చేసుకున్నాడు. ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు బిల్లు వెంటనే చెల్లిస్తే రూ.2లక్షల జంబో లోన్ వెంటనే మంజూరు చేయిస్తానని నమ్మబలికాడు. అయితే నెట్ బ్యాంకింగ్‌లో డబ్బులు చెల్లించేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. దీంతో తన అకౌంట్‌లోకి పంపించాలని మధుకర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు రెండు విడతల్లో రూ.80వేలు మధుకర్ అకౌంట్‌కి పంపించాడు. గంటసేపట్లోనే అప్‌డేట్ చేయిస్తానని చెప్పిన మధుకర్‌రెడ్డి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళాసంఘాల సమస్యల పరిష్కారానికి కృషి

శంషాబాద్ రూరల్, జనవరి 17: మహిళా సంఘాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి తెలిపారు. బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాతంరాయిలో జరిగిన మహిళా సంఘాల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌లు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.సంఘాలకు రావాల్సిన రుణాలు సక్రమంగా వస్తున్నాయా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మరిన్ని రుణాలు తీసుకునే విధంగా సంఘాలు పని చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో స్థానిక కౌన్సిలర్ సునీతాదయానంద్, ఆర్‌పీ సుమలత, మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో బంగారు గొలుసు చోరీ

వెంగళరావునగర్, జనవరి 17: ఆర్టీసీ బస్సులో దృష్టి మళ్లించి మెడలోని బంగారు గొలుసును దొంగలు అపహరించారు. పోలీసుల కథనం ప్రకారం..పాతబస్తీ లాల్ దర్వాజ మేకలబండకు చెందిన పి.కిరణ్ కుమార్(32)ఎస్.ఆర్.నగర్‌లోని ప్రైవేటు కార్యాలయంలో ఉద్యోగి. తన ఆఫీస్‌కు వెళ్లేందుకు మంగళవారం అఫ్జల్‌గంజ్‌లో ఆర్టీసీ సిటీ బస్ ఎక్కాడు. ఎస్.ఆర్‌నగర్‌లో దిగే క్రమంలో దృష్టి మళ్లించి బస్సులో ఇద్దరు వ్యక్తులు తోసుకుంటూ మెడలోని 18 గ్రాముల బంగారు చైన్‌ను కాజేశారు. ఎస్.ఆర్.నగర్‌లో బస్సు దిగాక చూసుకునే సరికి మెడలోని బంగారు గొలుసు కనిపించలేదు. బాధితుడు కిరణ్ కుమార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంటరాని తనం వల్లే ఇతర మతాలకు

ఖైరతాబాద్, జనవరి 17 : దేశంలో దళితులపై అంటరానితనం చూపడం వల్లే ఇతర మతాల వైపు వెళ్లారని దళిత క్రైస్తవ దండోర జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశంలో మూల నివాసులు దళితులేనని, అగ్రవర్ణాల వల్ల వెనుకబాటు తనానికి గురయ్యారన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు. రిజర్వేషన్లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారన్నారు.

ఫిలింనగర్‌లో శ్రీరామ మూలమంత్ర హోమం

బంజారాహిల్స్,జనవరి 17: ఆయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఫిలింనగర్ దైవసన్నిధానంలో నిర్వహిస్తున్న నిత్యహోమాల్లో భాగంగా బుధవారం శ్రీరామ మూలమంత్ర హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కిష్కిందకాండ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, కోమటి రెడ్డి లక్ష్మి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ, జనవరి 17: కాళీ మందిర్ సన్ సిటీ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు విద్యానగర్ శివపురి, శివసాయి నగర్, సంజయ్ గాంధీనగర్ ,గంధంగూడ ఇండస్ వ్యాల్యూ సంగం సిటీ, హిమగిరినగర్, సన్‌సిటీ, బైరాగిగూడ తదితర ప్రాంతాలు.

● మధ్యాహ్న సమయంలో .. హైదర్షాకోట్ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, ప్రశాంత్‌నగర్, డైమండ్ కాలనీ, బృందావన్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, తిరుమల గార్డెన్ తదితర ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తి

జూబ్లీహిల్స్,జనవరి17: ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈనెల 17 వరకు దరఖాస్తులు ఎంట్రీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు అందుకు అనుగుణంగా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేశారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో అభయహస్తం పథకం కోసం మొత్తం 62,657 దరఖాస్తులు అందాయని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. బుధవారం నుంచి రేషన్ కార్డు తదితర ఇతర పథకాలకు చేసుకున్న దరఖాస్తుల ఎంట్రీని అధికారులు చేపడుతున్నారు. దీంతో యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ప్రజా పాలన దరఖాస్తుల సంఖ్య సుమారు 70 వేలకు చేరుకోనుంది.

నగదు మాయం

బంజారాహిల్స్. జనవరి 17: జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడిలో దర్శనం కోసం వచ్చిన వ్యక్తి జేబులోంచి నగదు చోరీ అయింది. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ సమీపంలోని రాజరాజేశ్వరి కాలనీలో నివాసం ఉంటున్న సంతోష్‌కుమార్ అనే వ్యాపారి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడికి వచ్చి దర్శనం చేసుకొని వచ్చేసరికి తన జేబులో ఉండాల్సిన రూ.20 వేల నగదు మాయమైనట్లు గుర్తించాడు. దీంతో సమీపంలో వాకబు చేయగా ప్రయోజనం లేకపోయింది. బుధవారం బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విరించి ఆస్పత్రిలో.. కిడ్నీ మార్పిడి

బంజారాహిల్స్,జనవరి 17: మూత్రపిండ సమస్యతో బాధపడుతూ చివరి స్టేజిలో ఉన్న ఓ రోగికి బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ కేవీఎస్.నాయక్, డా నవీన్ కుమార్ వివరాలు వెల్లడించారు. జార్ఖండ్ రాష్ట్రంలోని జాంతారాకు చెందిన రామన్‌కుమార్ సింగ్(37) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతడి రెండు కిడ్నీలు పాడవ్వడంతో కిడ్నీ మార్పిడి చేసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో అతడి సోదరి టింకూ సింగ్ కిడ్నీ దానం చేయడానికి ముందుకు రావడంతో వారం రోజుల క్రితం విజయవంతంగా సర్జరీ నిర్వహించి కిడ్నీ మార్పిడి చేశారు.ట్రాంబోటిక్ మైక్రో అంజియోపతి(టీఎంపీ)సిండ్రోమ్‌తో బాధపడుతున్న రోగికి సంక్లిష్టమైన సర్జరీని పూర్తిచేశామని వైద్యులు తెలిపారు. సర్జరీ పూర్తయిన రెండ్రోజుల్లోనే రోగి కోలుకోవడం ప్రారంభించాడని, త్వరలోనే డిశ్చార్జ్ అవుతారని వెల్లడించారు.

తాగుబోతు భర్త వేధింపులు తాళ లేక..

వెంగళరావునగర్,జనవరి17: తాగుబోతు భర్త వేధింపులు భరించలేక ఓ ఇల్లాలు తన ఇద్దరు బిడ్డలతో వెళ్ళిపోయింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కార్మికనగర్ సమీపంలోని ఓనగర్‌కు చెందిన ఇ.నాగరాజుతో లత (26)కు 2012 లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. కొన్నేళ్లపాటు వీరి కాపురం సజావుగా సాగడంతో అక్షిత (7), నిహారిక (5) సంతానం కలిగారు. భర్త నాగరాజు కుటుంబ పోషణ సరిగా పట్టించుకోకపోవడంతో.. కృష్ణానగర్‌లోని పెయింట్ షాప్‌లో పనిచేస్తూ లత తన ఇద్దరు బిడ్డలను పోషించుకుంటోంది. రోజూ మద్యంతాగి వచ్చి భార్య లతను భర్త నాగరాజు (30) చావబాదేవాడు.దీంతో బుధవారం ఉదయం కిరాణా షాప్‌కు వెళ్తున్నానని చెప్పి తన ఇద్దరు కుమార్తెలను తీసుకుని ఇంటినుంచి వెళ్ళిపోయింది. ఆమె కోసం ఎక్కడ వెతికినా జాడ కనిపించలేదు. దాంతో లత అమ్మమ్మ కడారి విజయ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపాలిటీల్లో...కాంట్రాక్టర్ల హవా

- నాణ్యతా ప్రమాణాలు పాటించని వైనం
- అడ్డగోలుగా టెండర్ల ప్రక్రియ
- నిర్మించిన మూడుమాసాలకే శిథిలావస్థకు చేరుతున్న సీసీరోడ్లు

మణికొండ, జనవరి 17 : నగర శివారు ప్రాంతంలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలల్లో కాంట్రాక్టర్ల హవా కొనసాగుతుంది. అదినంత ఇచ్చుకుని...నాణ్యతాప్రమాణాలను ఏమాత్రం పాటించకుండా ఇష్టానుసారంగా ప్రజల సొమ్మును ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పంచుకుంటున్నారు. సీసీరోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, పార్కుల ప్రహరీగోడలు, శ్మశానవాటికల నిర్మాణాలతో పాటు పలు చోట్ల మౌలికసదుపాయాల కల్పన కోసం కోట్ల రూపాయల నిధులను ఇంజినీరింగ్ విభాగాలు వెచ్చిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. సర్కారు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో టెండర్ల ప్రక్రియను పొందిన కాంట్రాక్టర్లు ఏమాత్రం నాణ్యతాప్రమాణాలను పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మణికొండ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఓ ఇంజినీరింగ్‌విభాగం ఉన్నతాధికారి కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు అలవాటు పడి నాణ్యతాప్రమాణాలను పట్టించుకోవడం లేదని పలు కాలనీల ప్రతినిధులు అంటున్నారు. ఇదంతా తెలిసి ఉన్నతాధికారులు కిమ్మనకుండా ఉండటంలో అంతర్యమేమిటోనంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న మ్యాన్‌హోల్స్

నార్సింగిలోనూ అదే తంతూ

నార్సింగి మున్సిపాలిటీలోనూ కాంట్రాక్టర్లు అడ్డగోలుగా ప్రజాసొమ్మును దారిమళ్లిస్తున్నారనే వాదనలు విన్పిస్తున్నాయి. గడిచిన మూడు మాసాల క్రితమే వేసిన ఓ సీసీ రోడ్డు కనీస నాణ్యతాప్రమాణాలు పాటించకపోగా...అక్కడ వేసిన మురుగునీటి కాల్వలకు సంబంధించిన మ్యాన్ హోల్స్ సైతం ఏర్పాటు చేసిన మూడురోజులకే కూలిపోవడం వారి పనితీరు అద్దంపడుతుంది.మణికొండ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు సుమారు రూ.వందకోట్ల వరకు ఒక్క ఇంజినీరింగ్ విభాగం నుంచే నిధులను వెచ్చించగా, నార్సింగిలోనూ రూ.160 కోట్లకు పైగా సీసీరోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణాల కోసం వెచ్చించడం గమనార్హం.

అక్రమ నిర్మాణాల్లోనూ రహదారుల నిర్మాణం

ప్రజల సొమ్ముతో ప్రైవేటు వెంచర్లల్లోనూ సీసీ రోడ్ల నిర్మాణాల జోరు జంట మున్సిపాలిటీలో కొనసాగుతుంది. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని అనేక ప్రైవేటు వెంచర్లల్లో రోడ్ల నిర్మాణాలను మున్సిపాలిటీ నిధులతో ఏర్పాటు చేశారు. ఇలాంటి ఘటనలు నార్సింగి మున్సిపాలిటీలో కొకొల్లలుగా జరిగినా ఎవ్వరూ పట్టించుకోకపోవడం గమనార్హం.

మధురానగర్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

వెంగళరావునగర్,జనవరి 17:మధురానగర్ పోలీసు స్టేషన్‌ను బుధవారం వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్.ఎస్.విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పకడ్బందీగా రికార్డులను నిర్వహించాలని ఆయన సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ తప్పనిసరిగా రోల్ కాల్‌కు హాజరుకావాలన్నారు. నేరం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకోవాలని..దర్యాప్తును సమగ్రంగా చేయాలని కోరారు. నేరాల నియంత్రణకు పోలీసులు కృషి చేయాలన్నారు. పోలీసు శాఖపై గౌరవాన్ని పెంచేలా మసులుకోవాలని కోరారు.

బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు సాగాలి

హిమాయత్‌నగర్,జనవరి17: రాష్ట్రంలోని బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు సాగాలని సనాతన ఎంటర్ ప్రె న్యూర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.బి. రామ్, జాతీయ అధ్యక్షుడు ఆర్.సి.మూర్తి పిలుపు నిచ్చారు.బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బ్రాహ్మణ వ్యాపారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు నంది స్తున్నామని తెలిపారు. ఈ నెల 23నపార్క్ హయత్ హోటల్‌లో సంస్థ 6వ వార్షికోత్సవ ఉత్సవాలతో పాటు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు, ప్రముఖ వ్యాపార వేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పీసపాటి,కోశాధికారి మురళీధర్ ఆదిరాజ్,మహిళా విభాగం కార్యదర్శి స్వర్ణ,నాయకురాలు మల్లిక,రోహిణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.బి.రామ్

యువకుడు ఆత్మహత్య

బంజారాహిల్స్,జనవరి 17: అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరేసుకుని యువకుడు ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కడప జిల్లా శంకవరం గ్రామానికి చెందిన బత్తుల కార్తీక్(23) మంగళవారం రాత్రి బంజారాహిల్స్ రోడ్డు నంబర్10లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి తెలంగాణ భవన్ వైపు వెళ్లేరోడ్డు పక్కన నిర్మానుష్య ప్రాంతంలోని చెట్టుకు దుప్పటితో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రోడ్డమీద వెళ్తున్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. అతడి జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మృతుడి పేరు కార్తీక్ అని గుర్తించారు. మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీలో ఉంచామని పోలీసులు తెలిపారు.

వృద్ధుడిని గుద్దిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్,జనవరి 17: మద్యం మత్తులో ఆటో నడిపిస్తూ పెంపుడు కుక్కను ఢీకొట్టడంతో పాటు నిలదీసిన వృద్ధుడిని ఆటోతో గుద్దిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 10(సి)లో నివాసం ఉంటున్న పి. అనిత అనే గృహిణి పెంపుడు కుక్క ఇంటిబయట ఉన్న సమయంలో పక్కింట్లో ఉన్న కే.రవికృష్ణ తన ఎలక్ట్రిక్ ఆటోతో దాన్ని ఢీకొట్టాడు. దీంతో పక్కనే ఉన్న అనిత వచ్చి రవికృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో మద్యం మత్తులో ఉన్న రవికృష్ణ తిడుతుండగా బయటకు వచ్చిన అనిత మామ పివి.రవికుమార్ (60) అతడిని ప్రశ్నించాడు. దీంతో మరింత రెచ్చిపోయిన రవికృష్ణ ఆటోను ఒక్కసారిగా ముందుకు తీసుకొచ్చి రవికుమార్‌ను ఢీకొట్టాడు. దీంతో రవికుమార్‌కు గాయాలయ్యాయి. ఈ మేరకు అనిత బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 336,337, 185 ఎంవీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అత్తాపూర్, జనవరి 17: చార్మినార్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ఫీడర్లలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంగూడ ఓహెచ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నందిముస్లాయిగూడ, ఎస్సీనగర్, మారుతీనగర్, అత్తాపూర్, రాంబాగ్, జనప్రియ ఓహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయం త్రం 5 గటల వరకు న్యూఫ్రెండ్స్ కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్, లక్ష్మీనగర్, ప్రజెంట్ పార్కు తదితర ప్రాంతాల్లో ఈ కోత ఉంటుందన్నారు. మరమ్మతుల కారణంగా ఈ కోతలు విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

The Public in general hereby informed by this Public Notice that my Client, Sri. Arisipathy Paul Eliazer, S/o. Late Dr. Amruth Rao, Age: 53 years, Occu: Business,R/o. Plot.No.67, H.No.8-3-224/9/11/D, Madhura Nagar, Ameerpet, Hyderabad-38 is the Third Son of Late Dr. Arisipathy Amruth Rao, who died on 28.01.2008 intestate leaving behind his wife A. Elizabeth, Four sons namely 1. A.Abraham Lincon, 2. A.Ahron Arther, 3.A. Paul Eliazer (My Client) 4. John Caleb and a daughter namely A.Jyothsna as his legal heirs and my client has served all his relations with his brothers and sister. Even so, disagreements and misunderstandings are bound to happen. Minor conflicts between family members are normal, and they typically resolve on their own or with some constructive dialogue. But other conflicts can be much more significant. But resentment and toxic patterns arise, family interactions can become lasting sources of frustration and tear relationships apart. Due to acts, attitude and affairs, my above named client has decided to minimize these consequences and disowned and debarred his younger brother namely Sri Arisipathy John Caleb from all his movable and immovable properties and also from his day to day life. Anybody dealing with Sri. Arisipathy John Caleb will do so at his/her/their own risk and responsibilities and my client will not be responsible for any act, deed or dealing done by Sri. Arisipathy John Caleb from this day onwards and in spite of this notice in the event of any transaction taken place which is illegal and not binding on our client, under any circumstances.

Sd/- **SRI K.W.J.BOSE,** Advocate
Address: H.No.1-20-40/38(21-205)
Road No.9, West Venkatapuram
Secunderabad-500015,TS.
Cell No. 9440475569/88858 90689
Email:kwjbose@gmail.com)

టీఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శిగా ఎం. జగదీశ్వర్, నగర అధ్యక్షుడు కె. శ్రీకాంత్, కార్యదర్శిగా ఎన్నికైన హరికృష్ణను ఖైరతాబాద్ టెక్ట్స్‌బుక్ ప్రెస్ జేఏసీ సభ్యులు డి. బాల్ కుమార్, కన్వీనర్ విశ్వ సేన తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. -ఖైరతాబాద్.

ఏడాది పాటు శ్రీ కృష్ణ దేవరాయులు జయంతి వేడుకలు

ఖైరతాబాద్, జనవరి 17 : విజయనగర సామ్రాట్ శ్రీ కృష్ణ దేవరాయులు 553వ జయంతి వ